## పోరాటాలతోనే హక్కులు సాధ్యం



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర నాయకుడు మల్లేశ్

రుద్రూర్, మే14: పోరాటాలతోనే హక్కులు సాధించుకోగలమని సీఐటీయూ రాష్ట్ర నాయకుడు మల్లేశ్ అన్నారు. రుద్రూర్‌లో బీడీ కార్మికులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కార్మికులు జీవించడానికి సరిపడా వేతనాలు ఇవ్వాలని, పీఎఫ్ కట్ అవుతున్న కార్మికులకు రిటైర్మెంట్ అనంతరం రూ.తొమ్మిది వేల పింఛన్ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీయూసీఐ నాయకులు లాలయ్య, ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రుద్రూర్ మండల నాయకులు లత, యశోద, లక్ష్మి, శంకరమ్మ, సవిత, అనిత, మౌనిక, జ్యోతి, శిరీష, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి జీలుగ విత్తనాల పంపిణీ

కోటగిరి, మే 14: ప్రభుత్వ ఆదేశాల మేరకు 50శాతం సబ్సిడీపై గురువారం నుంచి జీలుగ విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయాధికారి రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఎత్తొండ, కోటగిరి, కొత్తపల్లి సహకార సంఘాల్లో విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. జీలుగ విత్తనాలు 30 కిలోల బస్తా రూ.4,275 కాగా 50 శాతం సబ్సిడీపై రూ.2138 కు అందించనున్నట్లు తెలిపారు. కోటగిరి విండోలో వంద, కొత్తపల్లిలో 30, ఎత్తొండ విండోలో 30 బస్తాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. విత్తనాలు కావాల్సిన రైతులు పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డు తీసుకొచ్చి విత్తనాలు తీసుకెళ్లాలని సూచించారు. 2.5 ఎకరాలకు ఒక బస్తా 30(కిలోలు), 5 ఎకరాలకు 2 బస్తాలు మాత్రమే అందజేస్తామని తెలిపారు.

## సార్వత్రిక సమ్మె గోడ ప్రతుల ఆవిష్కరణ

ధర్పల్లి, మే 14: దేశవ్యాప్తంగా ఈనెల 20వ తేదీన నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెకు సంబంధించిన పోస్టర్లను ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రమేశ్ ఆధ్వర్యంలో ధర్పల్లిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 11ఏండ్ల బీజేపీ పాలనలో కార్మికుల జీవన ప్రమాణాలు దీనంగా మారాయని పేర్కొన్నారు. సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కృష్ణ, స్వరూప, రజిని, లక్ష్మి, రజిత, షహీనాబేగం తదితరులు పాల్గొన్నారు.

***సమ్మె నోటీసు అందజేత..***



సమ్మె నోటీసును అందజేస్తున్న నాయకులు

కోటగిరి, మే 14: సార్వత్రిక సమ్మెకు సంబంధించిన నోటీసును తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ కోటగిరి మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల లింగం ఆధ్వర్యంలో ఇన్‌చార్జి ఎంపీడీవో చందర్‌కు బుధవారం సమ్మె నోటీసులను అందజేశారు. కార్మికులు ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. సీఐటీయూ నాయకులు నన్నేసాబ్, రజిని, లింగవ్వ, సాయవ్వ,లక్ష్మి, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Bheemgal Branch, Dist. Nizamabad agreed to accord Loan to Borrower: **Bukya Nagarjun** S/o Bukya Topiya, Age 28 Yrs, Occ:Business, R/o H.No.8-49/2, Rupla Thanda Village Bheemgal Mandal, Nizamabad (Dist) on mortgage of the schedule referred plot property of **Bhukya Neela**. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice

**SCHEDULE PROPERTY**

The Open Plot No.3, lies in Sy No.41/1 in 13th Block Residential Purpose only admeasuring total site area 1440.00 Sq.Fts, or 160.00 Sq.Yds or 133.78 Sq.Mtrs situated at Bheemgal Village & Mandal, Dist:Nizamabad, within the limits of Regn.Sub Dist Bheemgal Regn.Dist Nizamabad, Municipal Council Bheemgal, MPP Bheemgal, ZPP Nizamabad
**AS BOUNDED BY :**North : Land of Others South : 25'-0" wide Road,East: Open Plot No.4,West: Open Plot No.2
**Sd/- R.JAGADISHWER RAO,** Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Bheemgal Branch, Dist. Nizamabad agreed to accord Loan to **Borrower: Ullengala Deepa** D/o Ullengala Borranna, Age 28 Yrs, Occ:Business, R/o H.No.2-96/4, Kaligote (V) Jakranpally (M), Nizamabad (Dist) on mortgage of the schedule referred plot property of **Ullengala Dasha**. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice

**SCHEDULE PROPERTY**

Open Place of Dismantled House Bearing G.P. No.2-96/1, admeasuring total site area of **Open Place = 1522.71 Sq.fts, or 169.19 Sq.Yds, or 141.45 Sq.mts**, situated at KALIGOTE Village of JAKRANPALLY Mandal, Grampanchayath: KALIGOTE, Mandal Parishad: JAKRANPALLY, District and Zilla Parishad Nizamabad, Regn. District: Nizamabad and Registration Sub-Dist Armoor,
**As Bounded by:**NORTH:Lane then House of Pathani Bakkanna, SOUTH:G.P. Road, EAST: House of Ullengala Poshanna & Ullengala Kishtanna, WEST: House of Pathani Chinna Gangadhar
**Sd/- R.JAGADISHWER RAO,** Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

# ప్రభుత్వం సూచించిన వరి విత్తనాలు వాడాలి

- **ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి**
- **వన మహోత్సవానికి సిద్ధం కావాలి**
- **అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

కంఠేశ్వర్, మే 14: వానకాలం సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం నోటిపై చేసిన వరి విత్తనాలనే రైతులు వినియోగించేలా వారికి అవగాహన కల్పించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీవోలు, ఆయా శాఖల అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. వానకాలం పంటల సాగు ప్రణాళిక, అందుబాటులో ఉన్న ఎరువులు, విత్తనాలు, లైసెన్స్‌డ్ సర్వేయర్ల శిక్షణ, రేషన్ కార్డుల పరిశీలన, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతి, వనమహోత్సవం, రాజీవ్ యువశక్తి దరఖాస్తుల పరిశీలన తదితర అంశాలను మండలాల వారీగా సమీక్షిస్తూ.. అధికారులకు దిశానిర్దేశం చేశారు. వానకాలంలో జిల్లావ్యాప్తంగా 5.62 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేస్తారని అంచనా వేయగా.. అందులో ఒక్క వరినే 4.37 లక్షల ఎకరాల్లో సాగు చేసే అవకాశాలున్నాయని కలెక్టర్ తెలిపారు. 33 రకాల సన్నరకం వరి వంగడాలను వినియోగించేలా చూడాలన్నారు. విత్తనాల కొరత తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. భూభారతి అమలులో భాగంగా లైసెన్స్‌డ్ సర్వేయర్ల శిక్షణ కోసం ఆసక్తి, అర్హత కలిగిన వారు మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకునేలా చూడాలని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రైవేట్ సర్వేయర్లుగా పని చేస్తున్న వారు ప్రభుత్వం నుంచి లైసెన్స్‌లు పొందేందుకు వీలుగా సీసీఎల్‌ఏ కమిషనర్ కార్యాలయానికి దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహించాలని కలెక్టర్ తహసీల్దార్లకు సూచించారు. వన మహోత్సవం కోసం నర్సరీల్లో సరిపడా మొక్కలు అందుబాటులో ఉంచాలని, పంపిణీ చేసే ప్రతి మొక్కనూ నాటి కాపాడుకునేలా చూడాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, బోధన్ సబ్‌కలెక్టర్ వికాస్ మహతో, డీఆర్డీవో సాయాగౌడ్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్‌కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శాలివాహన సంఘ భవనానికి భూమి కేటాయించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కుమ్మరి కులస్తులు

ఇందల్వాయి, మే 14: మండల కేంద్రంలో శాలివాహన సంఘ భవనానికి భూమి కేటాయించాలని కోరుతూ కుమ్మరి సంఘ సభ్యులు ఇందల్వాయి తహసీల్దార్ వెంకట్‌రావుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. తమ సంఘ సభ్యుల సౌకర్యార్థం భవన నిర్మాణం కోసం భూమి కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌కు శాలువా కప్పి సత్కరించారు. సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పోశెట్టి, గంగాధర్, అరుణ్, మోహన్, గంగారామ్‌తోపాటు అన్ని గ్రామాల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఏకలవ్య మోడల్ స్కూల్‌లో వందశాతం ఉత్తీర్ణత

ఇందల్వాయి, మే 14: ప్రభుత్వం ప్రకటించిన సీబీఎస్‌ఈ టెన్త్ ఫలితాల్లో ఇందల్వాయిలోని ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రమేశ్‌కుమార్ బుధవారం తెలిపారు. లకావత్ సౌందర్య 600/700, నేనావత్ మానస 591/700, కునుసోత్ ప్రణవి 576/700 మార్కులు సాధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో స్వీట్లు పంపిణీ చేశారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించడంతో మెదక్ రీజినల్ కో-ఆర్డినేటర్ గంగారాం నాయక్ విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ మహ్మద్ అజ్మత్‌అలీ, రవన్‌కుమార్, రాజేశ్, ప్రసాద్, వెంకటేశ్, నారాయణ, గణేశ్, ఆకాశ్, రాంనారాయణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజూ కొనసాగిన శిక్షణ తరగతులు



ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతున్న డీఈవో అశోక్

ఖలీల్‌వాడి, మే 14: సమగ్ర శిక్ష సహిత విద్యావిభాగం ఆధ్వర్యంలో కరిక్యులర్ అండ్ థెరపిక్ స్ట్రాటజీస్ ఫర్ సీడబ్ల్యూఎస్ఎన్ (చైల్డ్ విత్ స్పెషల్ నీడ్) అనే అంశంపై హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణ తరగతులు రెండో రోజు బుధవారం కొనసాగాయి. సమగ్ర శిక్ష సహిత విద్యావిభాగం జిల్లా కో-ఆర్డినేటర్ పడకంటి శ్రీనివాస్‌రావు అధ్యక్షతన నిర్వహిస్తున్న ఈ శిక్షణ తరగతులను డీఈవో అశోక్ ఆకస్మికంగా సందర్శించారు. స్టేట్ రిసోర్స్‌పర్సన్ డాక్టర్ బలరాంనాయక్, జిల్లా రిసోర్స్‌పర్సన్లు మురళి, మమత, ప్రకాశ్, రాజన్న తరగతులను కొనసాగించారు. దివ్యాంగ విద్యార్థులకు తరగతి గదిలో సాధారణ విద్యార్థులతోపాటు విద్యాబోధనపై అవగాహన కల్పించారు. స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీ ప్రత్యేక ఉపాధ్యాయులు, ఇన్‌క్లూసివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్‌పర్సన్లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో భూక్యా లింగంనాయక్

డిచ్‌పల్లి, మే 14: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని ఎంపీడీవో భూక్యా లింగంనాయక్, ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిర్మాణంపై బుధవారం సమీక్ష నిర్వహించారు. ఇండ్లు మంజూరైన వారు త్వరగా నిర్మాణ పనులు మొదలుపెట్టేలా చూడాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఉపాధి హామీ సిబ్బంది గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమన్వయ పర్చుకొని నర్సరీల్లో మొక్కలు పెంచాలన్నారు. హౌసింగ్ ఏఈ అన్నపూర్ణ, గ్రామపంచాయతీల కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

***అర్హుల పేర్లు నమోదు చేసుకోవాలి..***

ఇందల్వాయి, మే 14: ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్హుల పేర్లు నమోదు చేసుకోవాలని ఎంపీడీవో అనంతరావు పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారు వెంటనే పనులు ప్రారంభించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఎంపీవో రాజ్‌కాంత్‌రావు, కార్యదర్శులు పాల్గొన్నారు.



**నిజామాబాద్ మాజీ ఎంపీపీ, బీఆర్‌ఎస్ నాయకుడు బానోత్ అనూష - ప్రేమ్‌దాస్ కూతురు వివాహం మాజీ ఎంపీటీసీ, బీఆర్‌ఎస్ నాయకుడు గంగారాంనాయక్ తమ్ముడితో బుధవారం జరిగింది. మల్కాపూర్‌లో నిర్వహించిన ఈ వివాహానికి రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ధర్పల్లి మాజీ జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ సంబారి మోహన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.**

***- సారంగాపూర్, మే 14***

## ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి



వరి కుప్పను పరిశీలిస్తున్న ఏఐకేఎంఎస్ ప్రతినిధులు

జక్రాన్‌పల్లి, మే 14: రోడ్ల వెంట, పొలాల్లో ఉన్న ధాన్యం రాశులను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రతినిధి బృందం డిమాండ్ చేసింది. మండలంలోని అర్గుల్, పుప్పాలపల్లి, జక్రాన్‌పల్లి, సికింద్రాపూర్ గ్రామాల్లో ఉన్న ధాన్యం కుప్పలను ప్రతినిధుల బృందం బుధవారం పరిశీలించింది. కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు, రైస్‌మిల్ యజమానులపై చర్యలు తీసుకోవాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్, నాయకులు దేవారాం, సురేశ్, బాబన్న, కిషన్, సాయిలు, గంగారాం, గంగాధర్ కోరారు. జక్రాన్‌పల్లి, ఆర్మూర్, కమ్మర్‌పల్లి, మోర్తాడ్ తదితర మండలాల్లో సుమారు మూడు మెట్రిక్ టన్నుల ధాన్యం రోడ్లపైనే ఉన్నదని తెలిపారు. ప్రభుత్వం స్పందించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## వర్షానికి బురదమయమైన బస్టాండ్

పొతంగల్, మే 14: రెండు రోజులుగా రాత్రి వేళలో కురుస్తున్న వర్షానికి పలు రోడ్లు బురదతోపాటు గుంతలమయంగా మారాయి. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో వర్షానికి నీరు నిలిచింది. బస్సులు, ఇతర వాహనాలు నడిచే సమయంలో గుంతల్లో నిల్వ ఉన్న నీరు పక్క నుంచి వెళ్లే వారిపై పడుతున్నది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుంతలు పూడ్చి మరమ్మతులు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



పొతంగల్ బస్టాండ్ ఆవరణలో నిలిచిన నీరు

## విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభం



జడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావును సన్మానిస్తున్న నిర్వాహకులు

నందిపేట్, మే 14: మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీలో నిర్మించిన రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకుడు మంగి రాములు మహరాజ్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా నలుమూలాల నుంచి భక్తులు తరలివచ్చారు. కార్యక్రమానికి జడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం చేశారు. శుక్రవారం హంపి పీఠాధిపతి విద్యారణ్య భారతిస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన చేస్తారని కమిటీ సభ్యులు తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

శక్కర్‌నగర్, మే 14: ఆటో డ్రైవర్లు, యజమానులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్‌అలీ సూచించారు. బుధవారం బోధన్ పట్టణంలోని కొత్త బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీ హాజరై మాట్లాడారు. ఆటోలను బస్టాండ్‌లోకి తీసుకెళ్తూ, బస్సుల్లో నుంచి ప్రయాణికులు దిగకుండా ఆటోలను అడ్డంగా నిలుపుతున్నారని ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. ఇలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బోధన్ పట్టణ, ట్రాఫిక్ సీఐలు వెంకట నారాయణ, చందర్ రాథోడ్, సిబ్బంది పాల్గొన్నారు.

# గంగామాత ఆలయం ప్రారంభం



తిమ్మాపూర్‌లో గంగామాత ఆలయం వద్ద శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వేముల

- **బీఆర్‌ఎస్ సర్కారు హయాంలో నిధులు మంజూరు**

మోర్తాడ్, మే 14: తిమ్మాపూర్ గ్రామంలో గంగామాత ఆలయపునర్నిర్మాణానికి గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రూ.40లక్షలు దేవాదాయ శాఖ ద్వారా మాజీమంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి మంజూరు చేయించారు. నిర్మాణ పనులు పూర్తి కావడంతో గంగామాత ఆలయాన్ని బుధవారం ఎమ్మెల్యే వేముల ప్రారంభించారు. అనంతరం విగ్రహప్రతిష్ఠాపన, పూజా, అన్నప్రసాద కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. గంగామాత ఆలయ పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కల్లెడ ఏలియా, సొసైటీ చైర్మన్ కల్లెం అశోక్, మాజీ సర్పంచ్ గడ్డం చిన్నారెడ్డి, నవీన్, రామకృష్ణ, రవి, చిన్నరాజేశ్వర్ పాల్గొన్నారు.

**నూతన వధూవరులకు ఆశీర్వాదం**

భీమ్‌గల్, మే 14: మండలంలో జరిగిన పలు వివాహ, శుభ కార్యాలకు మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన 2వ వార్డు కౌన్సిలర్ బోర్ లింగం కుమార్తె పెండ్లికి హాజరయ్యారు. బొదిరె గల్లీలో పుట్టు పంచెల కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను దీవించారు. అనంతరం మండలంలోని బాచన్‌పల్లిలో బీఆర్‌ఎస్ కార్యకర్త కుటుంబంలో జరిగిన పెళ్లికి హాజరయ్యారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ, జడ్పీటీసీలు ఆర్మూర్ మహేశ్, చౌట్‌పల్లి రవి, జడ్పీ కోఆప్షన్ ఎంఏ మొయిజ్, మాజీ వైస్ చైర్మన్ భగత్ పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన ట్రాఫిక్ సీఐ

శక్కర్‌నగర్, మే14: పురుగుల మందు తాగిన మహిళను దవాఖానలో చేర్పించి ట్రాఫిక్ సీఐ మానవత్వాన్ని చాటారు. బోధన్ కొత్త బస్టాండ్ ప్రాంతంలో బోధన్ మండలానికి చెందిన మహిళ పురుగుల మందు తాగడాన్ని గుర్తించిన ఓ ఆటో డ్రైవర్ అక్కడే ఉన్న ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్‌కు సమాచారం అందించారు. స్పందించిన ట్రాఫిక్ సీఐ మహిళను చికిత్స నిమిత్తం ఓ ఆటోలో బోధన్ జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మహిళకు దవాఖానలో వైద్యులు, సిబ్బంది మెరుగైన వైద్య చికిత్స అందించడంతో ఆమె ప్రాణాపాయం నుంచి బయటపడింది. మహిళ వివరాలు సేకరించి, కుటుంబీకులకు సమాచారం అందించారు.

## క్రీడాదుస్తుల పంపిణీ

మోర్తాడ్, మే14: జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో జరగనున్న బిగ్‌బాస్ లీగ్ టోర్నమెంట్‌లో పాల్గొననున్న కమ్మర్‌పల్లి పోలీస్ రక్షక్ టీం క్రీడాకారులకు బుధవారం క్రీడాదుస్తులను కమ్మర్‌పల్లి ఎస్సై అనిల్‌రెడ్డి అందజేశారు. క్రీడాకారులకు క్రీడాదుస్తులను ధరణి, శైలేందర్, భరద్వాజ్, రవి కొనులోలు చేసి అందజేశారని ఎస్సై తెలిపారు.

## తొర్తి నల్ల చెరువులో మొసలి కలకలం

ఏర్గట్ల, మే 14: తొర్తి గ్రామ నల్ల చెరువులో మొసలి ఉన్నట్లు స్థానిక మత్స్యకారుడు అశోక్ బుధవారం గుర్తించినట్లు గ్రామస్తులు తెలిపారు. చేపలు వేట కోసం వేస్తున్న వలను మొసలి తరచూ ధ్వంసం చేస్తున్నదని వాపోయారు. చెరువులోకి వెళ్లాలంటేనే భయంగా ఉందని మత్స్యకారుడు ఆవేదన వ్యక్తం చేశాడు. వారం రోజుల క్రితం నీరు తాగడానికి వెళ్లిన పశువులను తరిమిందని స్థానికులు తెలిపారు. చాలా వరకు కుటుంబాలు కులవృత్తి చేసుకుంటూ చేపలకు అమ్ముకుంటూనే జీవనం కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ఫారెస్ట్ అధికారులు స్పందించి మొసలిని పట్టుకోవాలని మత్స్యపారిశ్రామిక సంఘం గ్రామ అధ్యక్షుడు తొపారం రాజేశ్వర్ కోరారు.

## గల్ఫ్‌లో భీమ్‌గల్ వాసి మృతి



జలంధర్(ఫైల్)

భీమ్‌గల్, మే 14: పట్టణంలోని నందిగల్లీకి చెందిన కంటె జలంధర్(33) అనారోగ్యంతో బుధవారం గల్ఫ్‌లో మృతి చెందాడు. మృతుడు ఉపాధి కోసం రెండు నెలల క్రితమే కువైట్‌కు వెళ్లాడు. అంతకు ముందు స్థానికంగా పెట్రోల్ బంక్‌లో పని చేస్తుండేవాడు. ఇక్కడ చాలీచాలని వేతనాలతో కుటుంబం గడువడం కష్టమై అప్పు చేసి గల్ఫ్ వెళ్లాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## సంక్షిప్తంగా..

- **సమ్మెను జయప్రదం చేయాలి-** ఆర్మూర్‌టౌన్, మే14: ఈనెల 20న వివిధ డిమాండ్లతో నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జాతీయ కార్యదర్శి శ్రీనివాస్ కార్మికులకు పిలుపునిచ్చారు. పట్టణంలోని కుమార్‌నారాయణ భవన్‌లో బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ప్రకటించాలని, పీఎఫ్, ఈఎస్ఐ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత కల్పించాలన్నారు.
- **అమర జవాన్లకు నివాళి**
  ఆర్మూర్‌టౌన్, మే14: యుద్ధంలో వీర మరణం పొందిన అమర జవాన్ల ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆర్మూర్ పట్టణంలోని కోర్టు బార్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీధర్, జెస్సు అనిల్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ దాడి చేసినందుకు గర్వకారణంగా ఉందన్నారు.
- **నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం-** రెంజల్, మే 14: మండలంలోని నీలా 132/11 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు, ఇతర పనుల కారణంగా గురువారం ఉదయం 9 నుంచి 11.30 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఏఈ మగ్దుం అలీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నీలా సబ్ స్టేషన్ పరిధిలోని కందకుర్తి గ్రామానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు.
- **హోటళ్లు, రెస్టారెంట్ల తనిఖీ -** ఆర్మూర్‌టౌన్, మే14: పట్టణంలోని హోటళ్లు, రెస్టారెంట్లు, కర్రీ పాయింట్లను మున్సిపల్ అధికారి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్ బుధవారం తనిఖీ చేపట్టారు. ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్న దుకాణ యజమానులకు జరిమానాలు విధించినట్లు వారు తెలిపారు.
- **నేటి నుంచి జీలుగ విత్తనాల పంపిణీ-** ఎడపల్లి, మే 14: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జీలుగ విత్తనాలను గురువారం నుంచి పంపిణీ చేయనున్నట్లు సొసైటీ చైర్మన్ పోల మల్కారెడ్డి, వ్యవసాయ అధికారి సిద్ధి రామేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు 50 శాతం సబ్సిడీతో జీలుగు బస్తాలు తీసుకోవాలని పేర్కొన్నారు.
- **పశువులకు టీకాలు వేయించాలి-** మాక్లూర్, మే 14: మండలంలోని ధర్మోరా, మాందాపూర్ గ్రామాల్లో బుధవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేసినట్లు పశు వైద్యాధికారిణి ఉమామసాహెర్ తెలిపారు. పాడి రైతులు తప్పనిసరిగా పశువులకు టీకాలు వేయించుకోవాలని సూచించారు. వేసవి కాలంలో పశువులను నీడ పట్టున ఉంచాలని, ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే మేతకు తీసుకెళ్లాలని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది వినీత, కల్యాణి, పాషా పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**WANTED**

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-336370-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## వెలుగులోకి రెండో ప్రపంచ యుద్ధం నాటి బ్యాడ్జీలు







భీమ్‌గల్/సుభాష్‌నగర్, మే 14: భీమ్‌గల్ మండలంలోని బెజ్జోరాలో ఉన్న బెజ్జమహాదేవి ఆలయంలో రెండో ప్రపంచ యుద్ధం నాటి బ్యాడ్జీలు వెలుగు చూశాయి. చరిత్ర పరిశోధకుడు, కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు కంకణాల రాజేశ్వర్ ఆలయాన్ని బుధవారం సందర్శించారు. గుడిలో మూలన పెట్టి ఉన్న రెండు బ్యాడ్జీలను గమనించి వీటిని ఫొటోలు తీసి కొత్త తెలంగాణ చరిత్ర బృందం రాష్ట్ర కన్వీనర్ రామోజు హరగోపాల్‌కు పంపించాడు. ఆయన సమాచారాన్ని వెతికి ఇవి ఇటాలియన్ సైన్యంలో కెప్టెన్లు వినియోగించిన బ్యాడ్జీలని గుర్తించారు. అందులో ఇటాలియన్ కొలినియన్ హెల్మెట్ (ఆర్డినరీ రెజిమెంట్ పీక్ హెల్మెట్)గా, రెండో ఇటాలియన్ ఆర్మీ కావల్రీ క్యాప్ బ్యాడ్జ్ గా గుర్తించినట్లు తెలిపారు. ఈ బ్యాడ్జీలు ఆలయంలోకి ఎలా వచ్చాయో తెలియడంలేదన్నారు. వీటిని తెలంగాణ వారసత్వ శాఖ వారు మ్యూజియంలో భద్రపరచాలని కోరారు.

## నగరంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

వినాయక్‌నగర్, మే 14: సీపీ సాయి చైతన్య ఆదేశాలతో అడిషనల్ డీసీపీ బస్వారెడ్డి పర్యవేక్షణలో ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో నగరంలో బుధవారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. త్రీ టౌన్ ఏరియాలోని గౌతంనగర్‌లో వంద మంది పోలీసులతో ఫుట్ పెట్రోలింగ్ చేపట్టారు. రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలు లేని 60 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ప్రజలు యూనిఫామ్‌లేని పోలీసులే అని ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో నగర సీఐ శ్రీనివాస్‌రాజ్, రఘుపతి, సురేశ్, శ్రీలతతో పాటు త్రీ టౌన్ ఎస్సై హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



***భీమ్‌గల్ మండలంలోని ముచ్కూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్సెస్సీ 1999-2000 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం గ్రామంలోని పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాతికేళ్ల క్రితం కలిసి చదువుకున్న విద్యార్థులంతా ఒక్క చోట చేరి అప్పటి మధుర స్మృతులను పంచుకున్నారు. పూర్వ గురువులు కైత సోలోమన్, లింబగిరి, రాజశేఖర్ శర్మ, భూమేశ్, ప్రస్తుత హెచ్‌ఎం రమేశ్‌ను సన్మానించారు. అనంతరం సహ పంక్తి భోజనాలు చేశారు. - భీమ్‌గల్, మే 14***

## ఇండ్ల స్థలాలు చూపించండి

మోర్తాడ్, మే 14: దోన్‌పాల్ గ్రామంలో 80 మందికి 1994లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ పథకం కింద ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చారని, కానీ ఇప్పటికీ స్థలాలు చూపించలేదని, ఇప్పుడైనా చూపించి ఇండ్లు మంజూరు చేయాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కృష్ణకు బాధితులు వినతిపత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన పట్టాలకు స్థలాలు చూపించి, ఇండ్లు కట్టించి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మాస్‌లైన్ ప్రజాపంథా మండల కార్యదర్శి కిషన్, లబ్ధిదారులు గంగపోసాని, భూమగంగు, జమున, సాయమ్మ, లక్ష్మి బాజమ్మ, సాయమ్మ, గంగాధర్, సురేశ్ పాల్గొన్నారు.

## నెట్‌బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

రెంజల్, మే 14: తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ రూపొందించిన యంగ్ ఇండియా చాంపియన్స్-2025లో భాగంగా తెలంగాణ నెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ నెట్‌బాల్ పోటీలకు మండలంలోని తాడ్‌బిలోలి ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు పీఈటీ యాట కుమార్ బుధవారం ఒక ప్రకటనలోతెలిపారు. ఈనెల 9 తిర్మన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో వీరు ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ప్రకటించింది. తెలంగాణ నెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 15 నుంచి 17 వరకు జనగామలో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల్లో విద్యార్థులు నయన శ్రీ, బీ.అక్షయ, యు.శృతి, వై.అమర్, టీ.మహేశ్ పాల్గొంటారని పీఈటీ పేర్కొన్నారు.